జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 3-6-2025 పేజీలు : 9




# బండి సంజయ్ కుమార్ మాటలు అర్థ రహితం

**పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగింది మీరే కదా**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

# తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుతాం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రభుత్వ సంకల్పం**

**రైతు రుణ విముక్తి దేశ చరిత్రలో నిలిచిపోతుంది**

**ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం**

**యువత భవిష్యత్తుకు గ్యారంటీ**

**కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

4 లో..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాణిజ్య శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు. ఇందులో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని వివరించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని అన్నారు.



# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

**- విద్య తోనే నేటి సమాజంలో గౌరవం - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల టౌన్,జూన్ 2,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణ పద్మనాయక మినీ కళ్యాణ మంటపం లో వెలమ సంక్షేమ మండలి జగిత్యాల వారి ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేసి,అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పది.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందజేయడం అభినందనీయం,మరింత చదువుకోవడానికి ఉత్సాహం పొందుతారు.సమాజంలో అన్ని వర్గాలతో కలిసి ఉండే వ్యక్తిత్వం వెలమ కులస్తులది అని అన్నారు.విద్య ద్వారానే అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉంటుంది అని,చదువులో రాణించి ఆర్థికంగా ఇబ్బందిపడుతూ ఉన్న వారికి తన వంతుగా,సంఘం తరపున సహాకారం ఉంటుంది అని అన్నారు.విద్య తోనే నేటి సమాజంలో గౌరవం పొందుతారు అని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో జగిత్యాల అద్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షుడు బండారి దివాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు :మేన్నేని సురేందర్ రావు ,తాండ్ర అనిల్ రావు ,యచమనేని అజయ్ రావు మహిళ కమిటీ సభ్యులు ,హరిప్రియ ,విద్యకమిటి సభ్యులు వంగపల్లి వేణుమాధవ రావు,అయిల్నేని నరేందర్ రావు ,అల్లాల దామోదర్ రావు ,సలహామండలి సభ్యులు ఒద్దినేని పురుషోత్తమ రావు ,ముప్పాల రాంచందర్ రావు,బోయినిపల్లి ఆనంద్ రావు,వైద్యులు రామకృష్ణ రావు తో పాటు వెలమ సంక్షేమ మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 2**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ని తెలంగాణ ఆవిర్భావ వేడుకలను శనివారం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీ మాల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జగదీశ్వరరావు వెలుగు కార్యాలయంలో ఏపిఎం కనుకయ్య వ్యవసాయ కార్యాలయంలో ఏవో నాగార్జున ఆసుపత్రిలో డాక్టర్ డి శ్రీనివాస్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఏమి ఈ ఓ సిరిమల మహేష్ విద్యుత్ కార్యాలయంలో ఏఈ శ్రీనివాస్ గ్రామపంచాయతీలో సెక్రటరీలు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ వో. సి అందజేత ..

# 75 వెలు మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..

**ముత్తారం జూన్, 02 (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మండలంలో నీ ఓడేడు గ్రామానికి చెందిన కట్కూరి సుజాత కి 75,000 వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. ఓడేడు గ్రామానికి చెందిన కట్కూరి సుజాత ఇటీవల అనారోగ్య బాగు లేక నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు ప్రభుత్వ ప్రభుత్వ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 75 వేల చెక్కు మంజూరు చేయించరు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ ఎల్ ఓ సినీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఎల్ఓసిని మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు..

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

**కొనరావుపేట: జూన్.2(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అజీమ్ నాగరాజు ప్రభాకర్ శ్రీధర్ గొట్టే రుక్మిణి శంకర్ రవీందర్ పాల్గొన్నారు.



# బండి సంజయ్ కుమార్ మాటలు అర్థ రహితం

**ఇందిరాగాంధీని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గామాతాగా అభివర్ణించారు**

**భాద్యత గల పదవిలో ఉన్నప్పుడు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలి**

**పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగింది మీరే కదా**

**సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తిచేసినందుకు అభినందించాల్సింది పోయి విమర్శలా**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 02, (ప్రజాజ్యోతి)**
కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాటలు అర్ధరహితంగా ఉన్నాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యుద్ధంపై వాస్తవాలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేశద్రోహి అనడాన్ని ఇందిరాగాంధీని విమర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఆనాడు పాకిస్థాన్ అరాచకాలు చూసి బంగ్లాదేశ్ ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ఉక్కు మహిళ ఇందిరాగాంధీకే దక్కుతుందని ఇప్పటిలాగా అమెరికా జోక్యం చేసుకుని యుద్ధం ఆపాలని చూస్తే ఇందిరాగాంధీ వినలేదని ఇందిరా గాంధీ పోరాటపటిమను మెచ్చుకొని బిజెపి వ్యవస్థాపకులు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దుర్గా మాతాగా అభివర్ణించారని బండి సంజయ్ కుమార్ కు చరిత్ర తెలువకపోతే తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. పది సంవత్సరాలు బిఆర్ఎస్ తో అంటగాగి పార్లమెంటులో అన్ని బిల్లులకు బిఆర్ఎస్ ఎంపిల మద్దతు తీసుకొని బిఆర్ఎస్ అవినీతిలో భాగస్వాములైన మీరు ఇప్పుడు బిఆర్ఎస్ కు కాంగ్రెస్ కు ముడి పెట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.ల్ వర్షాలు పదిహేనురోజులు ముందు వచ్చినప్పటికి రైతుకు ఎటువంటి నష్టం జరుగకుండా ధాన్యం



కొనుగోలు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సకాలంలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసినందుకు ప్రశంసించాల్సింది పోయి విమర్శించడమేంటని నరేందర్ రెడ్డి మండిపడ్డారు.పది సంవత్సరాలు బిఆర్ఎస్,బిజెపి కలిసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినప్పటికి చిత్తశుద్ధితో ఆరు గ్యారంటీలను అమలు పరస్తున్నామని అన్నారు.రాజీవ్ యువవికాసం ద్వారా స్వయంఉపాధి కల్పన కల్పించడాన్ని మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడాన్ని చూసి తట్టుకోలేక ఉనికి కోసం విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,గుండాటిశ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య,మ్యాకలనర్సయ్య, ఎట్టం వేణు, మేరాజ్,మాసుం ఖాన్,అంజయ్య,నదీం పాల్గొన్నారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

**6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి**

**తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో,జూన్ 02, (ప్రజాజ్యోతి)**
తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు.తెలంగాణ ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10



లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం"అని విమర్శించారు. "లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్దుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే 'గాడిద గుడ్డు' మాత్రమే సాధించింది"అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను ప్రపంచంలో అగ్రగామిగా నిలుపుతాం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రభుత్వ సంకల్పం**

**రైతు రుణ విముక్తి దేశ చరిత్రలో నిలిచిపోతుంది**

**ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం**

**యువత భవిష్యత్తుకు గ్యారంటీ**

**కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం**

**రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ఐటీ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు వాణిజ్య శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని తెలిపారు. ఇందులో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారని, ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టిందని వివరించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసిందని, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తుందని అన్నారు.ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందని, అందుకే, రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు కూడా ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ చేపట్టారని, శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించిందని, మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించామని అన్నారు. ఇందులో 150 బస్సులు ఇప్పటికే అందజేశామని తెలిపారు.దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేశామని, 20,617 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతుభరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తున్నామని అన్నారు. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నామని, సన్నధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని అన్నారు. పేదల ఆకలి తీర్చటంతోపాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలుచేస్తున్నామని వివరించారు.సంక్షేమంతోపాటు సామాజిక న్యాయంలో సయితం తెలంగాణ దేశానికి దిశానిర్దేశం చేస్తోందని, దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని, పారదర్శకంగా కులగణన నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.రాష్ట్ర యువతే ప్రజా ప్రభుత్వ నిజమైన నిర్మాతలని, వారి భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని, 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నామని అన్నారు. రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, తెలంగాణను ట్రిలియన్ డాలర్ ఎకానమీ స్టేట్ గా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టామని, 25 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ళ నిర్మాణానికి శ్రీకారం చుట్టి 58 పాఠశాలల నిర్మాణం చేపట్టామని వివరించారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాకమిషన్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం చేపడుతున్నామని, రాష్ట్రంలో 4లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే గృహనిర్మాణాలు ప్రారంభించామని, నిర్మాణ దశలను బట్టి లబ్దిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తున్నామని వివరించారు.

**విశ్వ వేదికపై తెలంగాణ**

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించామని, అమెరికా,దక్షిణ కొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి బారీగా పెట్టుబడులు సాధించామని తెలిపారు. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించామని, %ూా×% గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లాలోని 7 వేల 626 స్వయం సహాయక సంఘాలకు 785.66 కోట్ల ఋణాలను మంజూరు చేశామని, 7 వేల 999 మంది మహిళలకు 66 కోట్ల 18 లక్షల రూపాయల స్త్రీనిధి ఋణాలను ఇచ్చామని, తద్వారా మహిళలు క్యాంటీన్లు, స్వగృహ ఫుడ్స్, డెయిరీ యూనిట్లు, కోళ్ళ పెంపకం వంటివి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఈ యాసంగిలో స్వయం సహాయక సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి 156 కోట్ల విలువైన 6 లక్షల 72 వేల 684 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించామని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 4 కోట్ల 30 లక్షల 64 వేల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, తద్వారా మహిళలకు 158 కోట్ల 58 లక్షల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు.మన జిల్లాలో ఒక లక్షా 56 వేల 83 మంది లబ్దిదారులకు 5 లక్షల 32 వేల 66 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేశామని, వాటి విలువ 16 కోట్ల 44 లక్షల రూపాయలు కాగా ఈ సొమ్మును గ్యాస్ కంపెనీలకు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.మన జిల్లాలో డీఎస్సీ ద్వారా 221 మంది టీచర్ పోస్టులకు ఎంపికయ్యారని, దీంతో పాటు టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నిర్వహించిన వివిధ రకాల పోటీ పరీక్షలకు మన జిల్లా నుండి చాలా మంది అభ్యర్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఇటీవల 172 మంది గ్రామ పాలన అధికారుల ఎంపికకు రాత పరీక్ష నిర్వహించామని, ఎస్టీ, ఎస్సీ, బీసి మరియు మైనారిటీ స్టడీ సర్కిళ్ల ద్వారా వివిధ పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు కావాల్సిన పుస్తకాలను ఉచితంగా అందిస్తూ, నిపుణులైన అధ్యాపక బృందంచే ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో జిల్లాలోని మానకొండూర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను స్థాపిస్తున్నామని తెలిపారు. మన జిల్లాలో 273 మంది యువతను లైసెన్స్ డ్ సర్వేయర్లుగా ఎంపిక చేసి నిపుణులచే శిక్షణ ఇవ్వడం ఇస్తున్నామని వివరించారు.జిల్లాలో రైతు ఋణ మాఫీ పథకం కింద మొత్తం 77 వేల 726 మంది రైతులకు 605 కోట్ల 71 లక్షల రూపాయల ఋణాలు మాఫీ చేశామని, రైతు భరోసా పథకం ద్వారా 2024-25 యాసంగి సీజన్ కు గాను ఒక లక్ష 65 వేల 850 మంది రైతులకు 132.13 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశామని తెలిపారు. ఈ వానాకాలం వ్యవసాయానికి కావాల్సిన ఎరువులు 26 వేల 957 మెట్రిక్ టన్నులు కాగా 30 వేల 403 మెట్రిక్ టన్నుల నిల్వలను రైతులకు అందుబాటులో ఉంచామని తెలిపారు.భూ భారతిని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, ఇందులో భాగంగా జిల్లాలోని సైదాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఆ మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు పూర్తి చేశామన్నారు.భూ సమస్యలున్న 1,798 మంది రైతుల నుండి అర్జీలు స్వీకరించి, భూ భారతి పోర్టల్ ద్వారా ధరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగంగా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 8 వేల 683 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 77 వేల 83 మంది ధరఖాస్తు చేసుకున్నారని, ఇందులో జిల్లాకు మొదటి దఫా 11 వేల 575 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో 7 వేల 843 మందికి 22 కోట్ల 33 లక్షల విలువ చేసే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయించిందని తెలిపారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేశామని, తద్వారా జిల్లాలో ఒక లక్షా 64 వేల 519 విద్యుత్ సర్వీసులకు గాను 74 కోట్ల 35 లక్షల 58 వేల 159 రూపాయలను సబ్సిడీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు.ప్రసంగానికి ముందు మంత్రి శ్రీధర్ బాబు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు. కరీంనగర్ బాలభవన్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు మెడల్స్ ప్రదానం చేశారు. దివ్యాంగుల ఆర్థిక సాధికారతకు స్వయం ఉపాధి నిమిత్తం ఐదుగురికి రూ. 50 వేలు చొప్పున మంజూరు ఉత్తర్వులు అందజేశారు. మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలు శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పనితీరును వివరించే స్టాళ్లను మంత్రి సందర్శించారు.



## రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అవసరమే

**- ఎంపీడీవో బద్రి. శైలజారాణి**

**రామగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :**



తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అవసరమేనని ఎంపీడీవో బద్రి. శైలజారాణి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శైలజా రాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిరూపించుకోవాలని, సమష్టిగా పని చేస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ ఎం.డి. షరీఫ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

**రామగిరి తహసీల్దార్ పీ.సుమన్**

**రామగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :**



తెలంగాణ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని రామగిరి తహసీల్దార్ పీ.సుమన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.సుమన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం రాష్ట్ర సాధనలో ప్రజల పాత్ర, తెలంగాణ ఉద్యమ చరిత్ర, రాష్ట్రాభివృద్ధి పురోగతిపై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వ్యక్తి పాత్ర కీలకం అని తాసిల్దార్ పీ.సుమన్ చెప్పారు. సమష్టిగా కృషి చేస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని వారు అన్నారు. అందరూ రాష్ట్ర అభివృద్ధి కోసం తమ విధులు నిర్లక్ష్యం లేకుండా నిర్వర్తించాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ మానస, సీనియర్ సహాయకుడు సంపత్, గిర్ధవార్లు మహేష్ బాబు, రవిశంకర్ పాల్గొన్నారు. కార్యాలయ సిబ్బంది సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

## కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్ జూన్ 2 (ప్రజా జ్యోతి)**



సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని కామాక్షి క్లినిక్, మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ మారుమూల ప్రాంత నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అనుగుణంగా ఉంటుందని, ప్రజారోగ్య సంరక్షణ కోసం క్లినికులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అలాగే ప్రతిరోజు జనరల్ సర్జన్ వెంగళ తేజస్విని వారిచే ఓ పి, సేవలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం కామాక్షి క్లినిక్, కోడూరి రమేష్ మౌనిక దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు. ప్రజా ప్రతినిదులు**



**సుల్తానాబాద్, జూన్ 2(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు మున్సిపల్ లో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాఠశాలల యాజమాన్యం జాతీయ జెండాలు ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక పల్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్, తహసిల్దార్ కార్యాలయం మినీ కలెక్టరేట్లో తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, పోలీస్ కార్యాలయంలో సిఐ సుబ్బారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్కమిషనర్ మహమ్మద్ నియాజ్, కరెంట్ కార్యాలయంలో డి ఈ శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ రమాదేవి, మార్కెట్ కార్యాలయంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, సింగిల్ విండో కార్యాలయంలో శ్రీగిరి శ్రీనివాస్, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఉదయ్ కుమార్, చిన్నకల్వల సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ దేవరనేని మోహన్ రావు, సుద్దాల సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, గర్రెపల్లి సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, కనుక సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోట వీణ రెడ్డి, ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో కరస్పాండెంట్ డైరెక్టర్ మాటేటి సంజీవ్ కృష్ణప్రియ, ఆల్ ఫోర్స్ పాఠశాలలో నరేందర్ రెడ్డి, వివేకానంద పాఠశాలలో రవీందర్, విజ్ఞాన్ పాఠశాలలో కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి, కేరళ మోడల్ పాఠశాలలో సిజ్జూ ఎస్ నాయక్, సెయింట్ మేరీ పాఠశాలలో శ్రీ చైతన్య, న్యూ హరి జోన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ స్వప్న జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఏర్పాటు పై పలువురు అమరులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పలు కార్యక్రమాలలో ఎస్సై శ్రావణ్ కుమార్, హనుమంతరావు, కరుణాకర్, కానిస్టేబుల్స్ రేణుక, గీత, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, తాసిల్దార్ సిబ్బంది రాజేందర్, వినయ్, సబ్ రిజిస్టర్ బాకం ఓం ప్రకాష్ యాదవ్, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్, ఎక్సైజ్ ఎస్సై, ఎస్ టి ఓ, తోపాటు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల తిరుపతిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు లక్ష్మీరాజం దివాకర్ రావు బాలకిషన్ ప్రసాద్ పడాల శ్రీరాములు లక్ష్మి కాంతారెడ్డి భూమయ్య రమేష్ కోడం అజయ్ సత్యనారాయణ సర్వోత్తమ్ రెడ్డి సామల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకుడే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిండు

**కొనరావుపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య**

**కొనరావుపేట: జూన్.2(ప్రజా జ్యోతి)**
వెనుకబడిన తెలంగాణ ప్రాంతం అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనరావుపేట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించరూ 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తీసుకువచ్చారాన్నారు ప్రతి సంవత్సరం జూన్ 2 న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటుమన్నారు కేసీఆర్ పదేళ్ల పాలన తర్వాత అబద్ధాల హామీలతో గద్దెనెక్కారని అన్నారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ పాక్స్ చైర్మన్ బండ నరసయ్య వైస్ చైర్మన్ మహేష్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి మాజీ సర్పంచులు



కేంద గంగాధర్ పరశురాములు నాయకులు కొనరావుపేట వైశ్య సంఘం మండల అధ్యక్షులు సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా లక్ష్మణ్ రాజం రాజు శ్రీనివాస్ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం



**కోనరావుపేట:జూన్.2(ప్రజా జ్యోతి)**
కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యం లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజులు నిర్వహించడం జరుగుతుందనీ భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి డా: శ్రీకాంత్ అన్నాడు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుందనీ దీనిలో భాగంగా 02.06.2025 రోజున ఉదయం కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నిజామాబాద్ రైతు వేదికలో కార్యక్రమాన్ని నిర్వహించరూ ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేవికే డా. మహేష్ విస్తరణ విభాగం శాస్త్రవేత్త గారు, %+%.ప్రభాకర్ శాస్త్రవేత్త ఏడిఏ రామారావు, మండల వ్యవసాయ అధికారి %ా%. సందీప్ మరియు %ఖ%. సంజీవ్ గారు పాల్గొనడం జరిగింది.

# బేగంపేటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు

## - కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**రామగిరి, జూన్ 2 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని బేగంపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ వేడుకలు జెండా ఆవిష్కరణతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం అమరుల త్యాగాల ఫలితం. యూపీఏ చైర్‌పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ ధైర్యవంతమైన నిర్ణయం, మాజీ మంత్రి శ్రీధర్ బాబు పదవుల త్యాగం వల్లే తెలంగాణ సాధ్యమైంది" అని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో తొలిపది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని విమర్శించిన ఆయన, "ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రాష్ట్ర పునర్నిర్మాణానికి బాట పడుతోంది. సామాజిక తెలంగాణ దిశగా కొత్త ప్రారంభం ఇది" అని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు త్యాగానికి ఉదాహరణగా మలిదశ ఉద్యమంలో మంత్రి పదవులకు రాజీనామా చేయడాన్ని గుర్తు చేసిన దాసరి శివ, "ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే నేడు మంథని నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్వల శంకర్, సీనియర్ నాయకులు మాతంగి కుమార్ (కుమార్ ఆర్ట్స్), దుర్గి కొమురయ్య, ఇల్లందుల కరుణాకర్, కెక్కర్ల శ్రీనివాస్ (బాలసాయి ట్రేడర్) బర్పటి మల్లయ్య, ఇల్లందుల సతీష్ (కంగన్ హాల్), వెంకటేష్, బాణాల వీరాచారి, గోవిందుల కొమురయ్య, కోండ్ర సారయ్య, నాంపల్లి తిరుపతి, రేగళ్ల భరత్, అంకతి కుమార్, బర్పటి కొమురయ్య, బొంతల రవి, బుర్ర సారయ్య, నాంపల్లి రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు

**చొప్పదండి, జూన్ 2 ( ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో పార్టీ నష్టపోతుందని తెలిసినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, అమరుల త్యాగాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ఆధ్వర్యంలో మార్కెట్ లో జాతీయ జెండా ఆవిష్కరించారు.కార్యక్రమంలో పట్టణ



కాంగ్రెస్ నాయకులు ,పలువురు ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో

# ఆవిర్భావ వేడుకలు

**చొప్పదండి, జూన్ 2 ( ప్రజా జ్యోతి):**



చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషనర్ నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రత్యేక కార్యక్రమం పురస్కరించుకొని ప్రతిజ్ఞ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తడి చెత్త పొడి చెత్త తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ మహేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గుంటిస్వరూప, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గంగయ్య, బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్లా శ్రవణ్ కుమార్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి రామగిరిలో

# రెవెన్యూ సదస్సులు

- భూ సమస్యల పరిష్కారామే లక్ష్యం
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి : తహశీల్దార్ పి.సుమన్

**రామగిరి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో నేటి (జూన్ 2) నుండి రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ఈ సదస్సుల ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలకు పరిష్కారం కనుగొనడమే లక్ష్యంగా అధికారులు ముందడుగు వేశారు. ఈ సమావేశాల్లో భూముల పట్టాలు, హక్కుల రికార్డుల స్పష్టత, వారసత్వ హక్కుల గుర్తింపు, భూ లావాదేవీల సమోదు వంటి అంశాలపై దరఖాస్తులు స్వీకరించి, పరిశీలన అనంతరం తక్షణ నిర్ణయాలు తీసుకుంటారు. ప్రజలు నేరుగా రెవెన్యూ అధికారులకు తమ సమస్యలను గ్రామంలోనే వివరించే అవకాశం పొందడంతో పారదర్శకతకు మార్గం ఏర్పడుతోంది. అధికారుల ప్రకారం, ఈ సదస్సులు జూన్ 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి. రామగిరి మండలంలోని రైతులు, భూ హక్కుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని తహశీల్దార్ పి.సుమన్ కోరుతున్నారు.

# బిజెపి నేత మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, జూన్ 02, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ పట్టణం తొమ్మిదవ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ మాతృమూర్తి మాసం కమల రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. మరణ వార్త తెలుసుకొని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , రాపర్తి ప్రసాద్, కొట్టే మురళీకృష్ణ, కోదూరి మహేందర్ గౌడ్ తదితర బిజెపి నాయకులు మాసం గణేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కీ. శే. మాసం కమల చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులం దరూ మనోధైర్యంతో ఉండాలని,కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కోనరావుపేట: జూన్.2(ప్రజా జ్యోతి)**
కొనరావుపేట ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా దండు మైపాల్ ను ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షులుగా కొలకని నాగరాజు ప్రధాన కార్యదర్శి రాస రవీందర్ రెడ్డి కార్యదర్శిగా దూర్గ నారాయణ కోశాధికారి మందల సంజీవ్ పాక మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## రామగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**రామగిరి, మే 02 (ప్రజాజ్యోతి) :**



బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ, "ధనిక రాష్ట్రంగా వచ్చిన తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత టీఆర్ఎస్, కాంగ్రెస్‌దే" అని విమర్శించారు. నెరవేర్చలేని హామీలతో ప్రజలను మభ్యపెట్టవద్దని, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ వేడుకల్లో బీజేపీ నేతలు నాంసాని మహేష్ ,ఈగ శ్రీనివాస్, కొత్త కమలాకర్, మైదం సందీప్, చిదురాల శివ, కందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**కోనరావుపేట: జూన్.2(ప్రజా జ్యోతి)**



కొనరావుపేట మండలంలోని పల్లిముక్త గ్రామంలో సీసీ రోడ్డ నిర్మాణానికి సి ఆర్ ఆర్ నిధుల ద్వారా 1 కోటి 65 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు నిధులు మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**కొనరావుపేట:జూన్.2(ప్రజా జ్యోతి)**



మండలంలోని సుద్దాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి సహకరించిన మన వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ ఆదిశ్రీనివాస్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు %ఎ% గయాజ్ చింతకుంట మనెవ్వ ఇడేపు దేవవ్వ ఎరవెల్లి ప్రసాద్ నీరటి జాను భూమి పూజ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సకాలంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోవాలని పేదింటి కల నెరవేరు తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభిలాష్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు కచ్చకాయల బాలరాజు సుంకరి రెడ్డి నిరటి అరుణ బుర్ర జ్యోతి రమేష్ దొబ్బల దేవయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నిరటి సంజీవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల గంగయ్య సుంకరి మహేష్ ఎరవెల్లి విజయ్ మంగళగిరి శ్రీనివాస్ ఎరవెల్లి నరేష్ దొబ్బల అమోస్ వేణు చెన్నయ్యలు పాల్గొన్నారు.

## గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని వినతి

**మాల మహానాడు జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి**

**ఇల్లందకుంట,జూన్02 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామ పంచాయతీ ఆవరణంలో ఉన్న షాప్స్ లలో కొందరు బెల్ట్ షాప్స్ నిర్వహిస్తున్నారని వాటిని వెంటనే తొలగించాలని గ్రామపంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్ కి మాల మహానాడు జిల్లా కార్యదర్శి భోగం చిరంజీవి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న షాపులు అవి ఉపాధి కోసం కాకుండా బెల్ట్ షాపులు, ఇంటి నివాసంగా నివసిస్తున్నారని అన్నారు. ఉపాధి కోసం అవకాశమందిస్తే వాటిని నివాసం కోసం బెల్టు షాపుల కోసం వాడం ద్వారా ఇతరులకు ఉపాధి కోల్పోతున్నారని వెంటనే కార్యదర్శి వారిపై చర్యలు తీసుకొని అట్టి షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు గొట్టె రాజశేఖర్, మాదిగ హక్కుల దండోరా మండల నాయకులు రేనుకుంట్ల జానీ, భోగం రాజు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**ముత్తారం జూన్,02 (ప్రజా జ్యోతి)**
మండల బీ.ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో మరియు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు ఘనంగా నిర్వహించారు. ముత్తారం మైదా బంద, లక్కారం అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు, మండలంలోని ఓడేడు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరేడ్ల రమేష్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసి జాతీయ గీతాలను అలపించరు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ డాక్టర్ షేర్ స్వామి మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 60 ఏండ్ల కల సాకారం నెరవేరిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల నిరీక్షణ ఫలించిన రోజు పరాయి పాలన నుంచి స్వపరిపాలన వైపు అడుగుడిన రోజు అని అన్నారు ఆనాడు కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని నినాదంతో (14) ఏళ్ల సుదీర్ఘ పోరాటం మళ్లీ అడుగుపెడితే తెలంగాణ గడ్డపైనే అడుగు పెడతా అని ఆ శపథాన్ని కేసీఆర్ సాధించిన రోజు స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు జూన్ 02.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని చెప్పుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్రబెల్లి పాపారావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూదరి మహేందర్, మాజీ వార్డు నెంబర్ దాసరి దామోదర్, మాజీ ఉపసర్పంచ్ నరెడ్ల రమేష్, డాక్టర్ సదానందం, సీనియర్ నాయకులు కట్ల వీరాచారి నరేడ్ల సంపత్ అనంతుల రవీందర్ ఎం.డి మైను, సీనియర్ పార్టీ మహిళా నాయకురాలు ఇందారం లక్ష్మి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో అమరవీరుల స్థూపం వద్ద అమరులకు నివాళులు

**- అమరుల త్యాగాన్ని గుర్తుచేస్తూ భారీ ర్యాలీ**
**- పారిశుధ్య కార్మికులకు అఫ్రన్స్ పంపిణి - మున్సిపల్ కమిషనర్ అయాజ్**

**జమ్మికుంట, జూన్02( ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అయాజ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పాత మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు, పట్టణ ప్రజలు నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం పోరాటం చేసి అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు.. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు.జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుద్య కార్మికులతో భారి ర్యాలి నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు.. అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్ధికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అఫ్రన్స్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది పలువురు పాల్గొన్నారు..



## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వేడుకలకు హాజరైన దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు**

**ఇల్లందకుంట,జూన్02 ( ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈవో సుధాకర్ ఆధ్వర్యంలో జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దేవస్థాన కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవస్థాన చైర్మెన్ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది యువకులు ఆత్మ బలిదానాలు చేసుకున్నారని బలిదానాలు చేసుకోవద్దని తెలంగాణ ప్రజల ఆకాంక్ష సరైందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అందరిని ఒప్పించి మెప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను శ్రీమతి సోనియా గాంధీ గారు నెరవేర్చారని అన్నారు. 10 సంవత్సరాలలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేవని, కెసిఆర్ కుటుంబం బాగుపడింది కానీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన



హామీలను మాత్రం నెరవేర్చలేరు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్,ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్యశ్రీ,10 లక్షల వరకు పెంపు,రైతు రుణ మాఫీ,రైతు బరోసా,సన్న బియ్యం పంపిణీ,భూ భారతి,సుమారు 60,000 వేల ఉద్యోగాలు,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,రాజీవ్ యువ వికాస క్రింద యువతి యువకులకు సబ్సిడీ లోన్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజాపాలన లో ప్రజలకు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి మంత్రులు పాటు పడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గోడిషాల పరమేష్, గోలి కిరణ్, కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మల్లేష్ రాజేందర్, రామ్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు దొంగను పట్టుకున్న సుల్తానాబాద్ పోలీసులు




**సుల్తానాబాద్ జూన్ 2 (ప్రజా జ్యోతి)**
పేకాటకు బానిసై అప్పుల బాధలతో దొంగగా మరి జైలు పాలైన డిగ్రీ విద్యార్థి తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను చదివిస్తుంటే వారు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి అప్పుల ఊబిలో కూరుకుపోయి అప్పులు తీర్చలేక ఏమి తోచని స్థితిలో దొంగలుగా మారి జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల్ల రహదారిలో మామిడి పండ్లు అమ్ముతున్న ఓ మహిళ మెడలోని పుస్తెల తాడును దొంగలించి పోలీసులకు అడ్డంగా దొరికి జైలు పాలయ్యాడు ఓ డిగ్రీ విద్యార్థి. సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం గట్టేపల్లి శివారులోని ఓ మామిడి తోటను లీజుకు తీసుకున్న ఏలేని శ్రీనివాస్ తమ తోటలోనీ మామిడి పండ్లను శ్రీనివాస్ చెల్లి రామినేని రమ్య ( 28 ) సం మే నెల 28వ తేదీన తోట సమీపంలో మధ్యాహ్నం అందాదా 3:30 గంటల సమయంలో విక్రయిస్తుండగా కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన కాల్వ రాజు ( 21 ) సం అటుగా తన ద్విచక్ర వాహనంపై వెళుతూ ఒంటరిగా ఉన్న మహిళను గమనించి మామిడి పండ్లు కొనుగోలు చేస్తున్నట్లుగా వ్యవహరించి జనసంచారం లేకపోవడంతో మహిళ మామిడి పండ్లు తూకం వేస్తున్న క్రమంలో ఆమె మెడలో ఉన్న రెండు తులాల పుస్తెల తాడును అపహరించి ద్విచక్ర వాహనంపై పారిపోయినాడు. రాజు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ పేకాట ఆడి దాదాపు లక్ష రూపాయల వరకు అప్పు అయ్యాడని అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో తమ గ్రామంలో ఏదైనా నేరానికి పాల్పడితే దొరికి పోతానని గతంలో పెద్దపల్లి లో సైతం ఓ మహిళ మెడలో రెండు తులాల బంగారు చైను ను దొంగలించిన అనుభవంతో సుల్తానాబాద్ చివారిలో దొంగతనానికి పాల్పడ్డాడని తెలిపారు. రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ మహేందర్, కానిస్టేబుల్స్ రమేష్, రాజ్ కుమార్, అరుణ్ కుమార్ , వేణు, కాల్వ శ్రీరాంపూర్ కానిస్టేబుల్ సదానందం, పొత్కపల్లి %ూూ×% రత్నాకర్, హెడ్ కానిస్టేబుల్ కిషన్, బృందంగా ఏర్పడి సిసి కెమెరాల సహాయంతో దొంగను పసిగట్టారు. ఆదివారం కోమండ్లపల్లి శివారులో సాయంకాలం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కాలువ రాజు పోలీసులను గమనించి అనుమాన స్పదంగా వ్యవహరించడంతో రాజు ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగలించిన పుస్తెల తాడును కరీంనగర్ లో విక్రయించేందుకు వెళు తున్నట్లుగా పేర్కొన్నాడని తెలిపారు. అదుపులోకి తీసుకున్న రాజును రిమాండ్ కు తరలించారు.

# కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**ఇల్లందకుంట,జూన్02 ( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందించే ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు భోగం సాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు సిరి సేడు గ్రామంలో అర్హులైన నిరుపేదల కు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ నిర్వహించామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించిన పది ఏళ్లలో ఏ నిరుపేదకు ఇండ్లు ఇచ్చిన దాఖలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని లక్ష్యంతో నేడు మొదటి విడతలో నియోజకవర్గంలో 3500 ఇండ్లని అందిస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో కూడా అర్హులైన నిరుపేదలకు మరిన్ని ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అర్హులు లబ్ధిదారులు సకాలంలో ఇండ్లను నిర్మించుకొని ఐదు లక్షల రూపాయలను



పొందాలని కోరారు.. గ్రామంలో పుట్ట రూప - రాము, నాగపూరి అంజలి - సంతోష్, అనగొని స్వరూప - రమేష్, రేణికుంట్ల రాజేశ్వరి - రవి, రేణికుంట్ల సరిత - రాంబాబు లబ్ధిదారుల ఇండ్లకి భూమి పూజ చేసి ముగ్గు పోసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు భోగం సాయి, ఉపాధ్యక్షుడు పుట్ట రాజు, ఆలయ ధర్మకర్త కురిమిండ్ల చిరంజీవి,మాజీ సర్పంచ్ బుర్ర రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ బీనవేని మహిపాల్,అన్నం ప్రవీణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్,కనుమండ్ల సంపత్, రవి,తిరుపతి, సాంబమూర్తి లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల,జూన్ 02,(ప్రజాజ్యోతి):**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ స్వరూప,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ జ్యోతి,పోలీస్ స్టేషన్ తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో,పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్,ఏఈఓ గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరికలు

**కొడిమ్యాల,జూన్ 02,(ప్రజాజ్యోతి):**



మండల కేంద్రానికి చెందిన 30మంది యువకులు స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నమక్షంలో, చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరి,ఎమ్మెల్యే చేతుల మీదుగా కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజాకర్షక,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు,రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు తెలిపారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు



కోనరావుపేట:జూన్. 2(ప్రజా జ్యోతి) రైతుల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పాటు నందిస్తాయని కోనరావుపేట వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బండ నరసయ్య యాదవ్ అన్నారు.సహకార సంఘం ద్వారా రైతులకు కర్షక మిత్ర ఎల్టీ లోన్లు మంజూరు చేశామన్నారు.లబ్ధిదారులైన రైతులకు రూ.29 లక్షల విలువైన చెక్కులను తొట్ల లింబయ్య మరిమడ్ల ఆరు లక్షలు బైరి సాయికుమార్ ఐదు లక్షలు లొడియ రాంజీ 4 లక్షలు బ్రహ్మయ్య 10 లక్షలు తొట్ల లింగవ్వ నాలుగు లక్షలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కొండూరి రవీందర్ రావు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ ల సహకారంతో రైతులకు రుణాలు, రుణమాఫీ వంటితో పాటు సొసైటీ ద్వారా వచ్చే పథకాలను రైతులకు అందజేస్తున్నామన్నారు.రైతుల సంక్షేమం కోసం సొసైటీ కృషి చేస్తుందన్నారు. రైతులు సకాలంలో రుణాలను చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి, డైరెక్టర్లు రమేష్ రెడ్డి, కేశవులు, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకుల ప్రత్యేక పూజలు

**తెలంగాణ అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం**

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జెకె**



**ఇల్లందకుంట, జూన్02( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జెకె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశ, మలిదశ ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం తునప్రాయంగా వదిలేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన వారి ఆత్మ శాంతి చేకూరాలని భవిష్యత్తులో బంగారు తెలంగాణ ఏర్పడాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో అన్యాయం చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని అన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహనేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు,సుదీర్ఘ రాజకీయ,పాలన కేసీఆర్ తోనే సాధ్యమయిందని స్పష్టం చేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి చేస్తూ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల నివేష స్థలంతో పాటు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, మాజీ సర్పంచులు కంది దిలీప్ రెడ్డి ,పుట్ట రాజు , నేరెళ్ల దామోదర్, దబ్బెట రాజు, ధనుంజయ్, మురళి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
## త్వరితగతిన పూర్తి చెయ్యాలి

**కొడిమ్యాల,జూన్ 02,(ప్రజాజ్యోతి):**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ స్వరూప అన్నారు.మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో 444 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని,ఈ నెల 9 లోపు భూమి పూజ పనులు పూర్తి చేసుకొని,నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ళు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి,నేరెళ్ల మోహన్,ఎంపీవో వెంకటేష్,గృహ నిర్మాణ ఏఈ సింధు,గ్రామ పంచాయతీ ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఇక భూభారతి సందడి

**కొడిమ్యాల మండలంలో నేటి నుండే రెవెన్యూ సదస్సులు**

**కొడిమ్యాల,జూన్ 02,(ప్రజాజ్యోతి):**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం-2025 అమలులో భాగంగా జూన్ 3 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు మండల ఇంచార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల వారిగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో అధికారులకు అర్జీలను అందించాలని,ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించి,సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**జగిత్యాల, జూన్02,ప్రజాజ్యోతి:**



జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని 2025 జూన్ 1వ తేది నుండి 2025 జూన్ 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి తెలిపారు జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఐటిఐలో ఉచిత షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులు

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 2, ప్రజా జ్యోతి:**

మెట్ పల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రైవేట్ ఐటిఐ లో ఉచిత షార్ట్ టర్మ్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు లక్ష్మీ ప్రైవేట్ ఐటిఐ ప్రిన్సిపాల్ లవంగ రాజశేఖర్ తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన( పి.ఎం.ఎస్.జిఎం.బి) పథకంలో భాగంగా వారం రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేశాక పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి స్కిల్ డెవలప్మెంట్, ధృవీకరణ పత్రం అంద చేస్తామని తెల్పిన్నారు. ఆసక్తి గల విద్యార్థులు రెండు రోజుల్లోగా తమ వివరాలను నేరుగా ఐటిఐకి వచ్చి నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు

**వాల్మీకి ఆవాస విద్యార్థులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి**

**జగిత్యాల్ టౌన్,జూన్ 2, (ప్రజాజ్యోతి)**

చదువుతోనే బంగారు భవిష్యత్తు సాధ్యపడుతుందని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి అన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు.బాల్యం నుండే రాజ్యాంగ వ్యవస్థల పట్ల, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ఆశయంతో పనిచేస్తున్న వాల్మీకి ఆవాస నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ గంప కరుణాకర్ మనుమరాలు యజ్ఞశ్రీ జన్మదినం సందర్భంగా 65 మంది ఆవాస విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జిల్లా న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ



చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాస నిర్వాహకులు డాక్టర్ భీమనాతిని శంకర్, నందెల్లి మదన్ మోహన్ రావు, కైలాసం, అశోకరావు, సంపూర్ణ చారి, మధుకర్, నరసింగరావు, సత్యం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**జగిత్యాల్ టౌన్,జూన్ 2, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో అమరవీరుల పార్క్ లో అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి అనంతరం జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో తెలంగాణ తల్లి చిత్ర పటానికి నివాళులు అర్పించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్. పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్.294 స్వయం శక్తి సంఘాలకు 30 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు



అందజేశారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా కు 4 కోట్ల 40 లక్షల రుణాలు అందజేశారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పోలాస ఆధ్వర్యం లో రైతులకు విత్తనాలు అందజేశారు.రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత,అర్ డి వో మధుసూదన్ డిఎస్పీ రఘు చందర్,కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం జిల్లా అధికారులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు అర్హత సాధించిన జగిత్యాల పట్టణం కి చెందిన సన్ రైస్ తైక్వాండో అకాడెమీ ప్లేయర్స్

**జగిత్యాల,జూన్02, ప్రజాజ్యోతి**

2025 మే 31 ,2025జూన్01 శని,ఆదివారం రోజున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ పట్టణంలోని ఆర్యవైశ్య భవన్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్, జూనియర్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో జగిత్యాల పట్టణాని కి చెందిన సన్ రైస్ తైక్వాండో అకాడెమీ ప్లేయర్స్ ఆరుగురు పాల్గొని వరుసగా 3 గోల్డ్ మెడల్, 2 సిల్వర్ మెడల్ ,2 బ్రాంజ్ మెడల్స్ ను గెలుపొందారు ప్లేయర్లు బండి లాస్య ప్రియ, మహేష్ , సిరి లు గోల్డ్ మెడల్స్ సాధించగా కార్తీక్ ,విహా లు సిల్వర్ మెడల్స్, గందె సమర్థ రెండు బ్రాంజ్ మెడల్స్ ను




సాధించారు ఈ మెడల్స్ ని తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కురువ శ్రీహరి చేతుల మీదుగా గెలుపొందిన ప్లేయర్స్ ఇవ్వడం జరిగినది అలాగే గోల్డ్ మెడల్ సాధించిన ప్లేయర్స్ జూన్ 23 తేదీన ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్ కి అర్హత సాధించినట్లు సన్ రైస్ తైక్వాండో అకాడెమీ కోచ్ జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ గందె సంతోష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ ముఠా శ్రీనివాస్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ అభినందించారు .జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల గంగారావు మాస్టర్లు మణిదీప్ ,రాహుల్ లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక స్టాల్స్

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 2, ప్రజా జ్యోతి:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో భాగంగా 100రోజుల ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించుటకు సిడిఎంఏ ఆదేశల మేరకు సోమవారం మెప్మా ఆధ్వర్యంలో మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రత్యేక స్టాల్స్ పెట్టడం జరిగింది. వీటికి వివిధ మహిళా సంఘాల వారు రావడం జరిగినది వారు స్టాల్స్ వద్ద తయారుచేసిన వస్తువులను ఉంచి అమ్ముకాలు జరిపారు. ఇట్టి వస్తువులను ప్రజలు ఎక్కువ సంఖ్య లో హాజరై కొన్నారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ మోహన్, మేనేజర్ వెంకట లక్ష్మి ,జెఏఓ రమేష్, అజ్మతుల్ల బెగ్, సోమిడి శివ, ముజీబ్ పాల్గొన్నారు..

